శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యగారిచే నెలకొల్పబడిన నెల్లూరు జిల్లా భారత సేవక్ సమాజ్ తరపున సిద్ధిపురం కో-ఆపరేటివ్ ల్యాండ్ కాలనీలో ఆదివాసీల గృహ నిర్మాణానికి 113 మంది కళాశాల, హైస్కూళ్ళ విద్యార్థులు శ్రమదానంలో పాల్గొన్నారు

బ్రతుకు తెల్లవారింది ★

రచన
శ్రీ ఆలూరు భుజంగ రావు

మా ఇంట్లోకి ఆ రోజు [illegible] సందాము తూర్పు వాకిలికి ఎదురుగా గచ్చుతో కట్టిన వుమ్మడి బావి వున్నది. ఆ ప్రదేశాలు వున్నవాళ్ళు, ఇంటివారూ బావి దగ్గిర బట్టలు వుతుక్కోకూడదు. నీళ్ళు తోడుకోవడాలూ చేస్తుంటారు. మొదటగా తూర్పు వాకిలి తెరచి దొడ్లోకి మూసేసరికి బావి ఎత్తుమీద ఒక ఏళ్ళ యువతి కూర్చుని బట్టలు వుతుము [illegible] కన్నగా, గాలికి [illegible] ఆడి [illegible] ఒక్కటిలో [illegible] ఇలా పరేసి [illegible] కాసేపటికో." పొడ [illegible] ఎక్కడి [illegible] పాయ [illegible] ఎదటంవల్ల [illegible] మరేమీ [illegible] ఎవరో, [illegible] ఏలాలేక [illegible]

కావలెను

[illegible] చి బయట [illegible] నీయమైన పలు రకము [illegible] నికి పసార్ [illegible] రెండర్లకు ఆర్డర్లు [illegible] ఎండలు [illegible] లు కావలయును. [illegible] శ్రమ ఆపే [illegible] IRE CALENDAR [illegible] ఘనంగా బోనీ [illegible] Post Box No. [illegible] సక్రరతో వినుడు [illegible] ALCUTTA [illegible] ఇటూ మనుల్తు [illegible]

[illegible] "ఎవరో పిల్చినట్టయింది. కప్పు చూశాను ఇంటి యజమానిగారు నిలబడివున్నారు వారి ఆకారం క్రంగా, ప్రతివారినీ ఆకర్షించేటుగా నున్నవి తలచివర్న గోస్పాదమంత చిన్నముఖాన్ని పూర్తిగా కప్పేసే ఊరుగు, లోతుగా వుండి ప్రతి చిన్న [illegible] నిలబిల్లాడే కళ్ళు— ఇదీ శంకరం [illegible]

[illegible] ఉండి" అన్నాను. పక్కనే వున్న [illegible] వుతూ.

[illegible] శేం లే, [illegible] ఉంటాను! మీతోటి [illegible] చెప్పడానికి వచ్చాను" నమ్మకితో పనిచేకుండానే చెప్పుకు అయన చెప్పబోయే విషయాన్ని [illegible] కూర్చున్నాను నేను. [illegible] దలవుందే? [illegible] అది మహా [illegible] మా కొంపల్లో శవేశ్వరంలా [illegible] బాబు ...బాబూ... అదేమన్నా [illegible] ఉండి" అన్నాను. [illegible] ఆయనగారి కోడలు ఏవరో. [illegible]

అటు వచ్చింది అమ్మాయి గారితో చెప్పింది....దానితో [illegible] ఎవరో [illegible] మేమే మింత [illegible] మా [illegible] కు చెబు [illegible] మున్నదని చెబు [illegible] అగి "ఆ పప్పు [illegible] ఆ అమ్మాయేనా?"

[illegible] దీ! ఆ దయ్యమే.... [illegible] య్యమైంది" కొంచం [illegible] తయుండి....తయు: తయు!!" అన్నాడు [illegible]

[illegible] పావ మా అమ్మ [illegible] —అందుకనే అట్లా వుంది [illegible]

[illegible] గొడుకు మహా అమాయకుడు [illegible] పొట్టన పెటుకుంటుందోనని [illegible] పాశ్చా [illegible] న్నాము. మీరే [illegible]

[illegible] ఏదిలపెట్టందే కదా?" [illegible] న్నాను. అవును మరి! [illegible] న్యమైన రోగమా? అది [illegible]

ఏ ఒక్కడితోనో పోదు. అగ్ని దేవుడిలా అంటిన ప్రతి వాళ్ళనీ హరించేస్తుంది అనుకుంటూ.

"అందుకనే బాబూ మా వాడిని దాని దగ్గిరకు పోనీయం. రాత్రిపూట నా పక్కలో ఎడుకోబెట్టుకుంటాను. చెయ్యిజారక అనుకుని ప్రయోజనం ఏమిటి? ఖర్చతనంలో ఏం పొరపాటు చేస్తాడోనని భయపడి చస్తున్నాము బాబూ! దీని నోరు వడ ఇదేం కథయా! ఇయ్యచిన వాళ్ళని ఎంతో మందిని చూశాను నాటుగైదు వెంట్లో తామా బాధపడకుండా, ఇతర్లనీ బాధపెట్టకుండా రోజులు తెల్లారుతున్నారు. ఇదలాకాదు; రెండేళ్ళనుంచీ మా ఏమకలు కొరుకు దంటే తున్న నమ్మండి" అని క్షణం ఆగి, "ఈ కన్నకడుపులో పెట్టుకుని ఎన్నో [illegible] నలిదాన్నీ నానాకూతలు కూస్తుందా [illegible] మీరు నమ్మకండి...." అన్నారు.

ఈ మాటలు అంటూవుంటే శంకరంగారి కళ్ళు విలవిల్లాడినై. నాకూ జాలివేసింది. ఏ తండ్రి అయితే మాత్రం చూస్తూ చూస్తూ నిప్పుల్లోకి తోసాడా కొడుకునా? అందులోనూ ఒక్కడే కొడుకులా వుంది ఈ ముసలి తనంలో కళ్ళనీ అతని మీదనే వుండివుంటై పోవం!

"మరలాంటప్పుడు పుట్టింటికి పంపించే శెయ్యకూడదా?" అన్నాను.

"అయ్యో పిచ్చితండ్రీ, ఒకసారా? వందసార్లు పంపించాము. అక్కడ వుండకుండా? మొగుడిని చూడుండి వుండలేదుట! నాలుగో రోజుకల్లా మళ్ళీ వచ్చివడుతుంది. మీవే చెప్పుబాబూ, మొగుడిమీద నిజంగా ప్రేమ వుంటే, అతని దగ్గరే వుండి క్షయరోగాన్ని అంటించాలని ఎవరైనా అనుకుంటుందా?"

"ఎందుకు అనుకుంటారు లెండి ప్రేమకు మూలం త్యాగం, మరి భర్త ప్రాణాలకోసరం ఈమాత్రం త్యాగం చేయలేకపోతే అదేం ప్రేమ!"

"అదీ బాబూ- నిజమైన మాట చెప్పావు అమ్మాయిగారికి చెప్పండి మాట్లాడవద్దని!" అంటూ లేచి వెళ్ళిపోయారు శంకరంగారు.

శంకరంగారు వెళ్ళాక ఒక్క పది నిమిషాలపాటు దీన్నిగురించే ఆలోచిస్తూ కూర్చున్నాను. ఆ అమ్మాయికి క్షయ, పాపం, భర్త మీద ప్రేమ. భర్తను వదల్లేదు. వీళ్ళకు ఒక్కడే కొడుకు. కొడుకు లేకపోతే బ్రతుకు లేదు. కనుక ఆమెను భర్తదగ్గిరకు పోనీయరు. అలాంటప్పుడు ఆమె తన జీవితాన్ని ఏకాంతంగా గడిపితే భర్తకు కూడా మేలు చేసింది అవుతుందిగా? పైగా అత్తమామల మీద కోపం దేనికి? ఇరుగూ పొరుగూ వాళ్ళతో తప్పిదలు ఎందుకూ? ఛీ....ఛీ.... ఈ ఆడవాళ్ళంతా ఇంతే!

• • •

నాకు మధ్యాహ్నం భోజనాలు అయ్యాక ఒక్క కునుకుతీయడం అలవాటు. అప్పుడు ఇల్లుమార్చడంలో కొంచం శ్రమించి వుండడం వల్ల, పోయిన కొంచంసేపూ ఒళ్ళుతెలియకుండా నిద్రపోయాను. నిద్ర లేచేసరికి పెద్ద ప్రళయం సంభవించనున్నట్టుగా వుంది వాతావరణం! నేను పడుకున్నగది వాకిలి ఓరగా తెరచి, గడివలో నిలబడి బయటి వసారాలోకి చూస్తున్నది మా ఆవిడ బయటినుంచి ఎవరిదో శ్రీ గొంతు పెద్దగా అరుస్తూ వినిపిస్తున్నది అప్పుడే నిద్రలేచిన నాకు. బయటినుంచి వినవస్తున్న గొంతులోని తీవ్రతను బట్టి, మా ఆవిడ చూపుల్లోని పుక్కుతనమబట్టి ఆ అరుపులు పోట్లాటకు సంబంధించినవై వుంటయ్యని వూహించాను చప్పున లేచి వారవాకిలిగా వున్న తలుపుల్ని పూర్తిగా తెరచి వసారాలోకి చూశాను. పడగాలి వీసురుగా కొడుతున్నది. మూడు గంటలై వుంటుంది. ఆ పడగాల్లో తీక్షణమైన ఎండ తాలూకు స్ఫటిక కాంతిలో క్షయరోగపు పిల్ల వసారా ఆఖరి స్తంభాన్ని ఆనుకు కూర్చున్నది. ఆ అమ్మాయికి ఎదురుగా ఆ అమ్మాయి అత్తగారు నిలబడి, రెండు చేతుల్నూ ఆ అమ్మాయిమీదకు విరుస్తూ నానా తిట్లూ తిడుతున్నది.

"ఏమే నీ నోరు వడ...మా బ్రతుకు బండలు దెయ్యడానికి ఇట్లా తయారయ్యావే? ఏమే?.... ఆయ్యో.... ఆయ్యో....ఎవరైనా వింటే ఏమనుకుంటారు? క్షయరోగపు వెదవ్వి, ఎప్పుడో చెల్లకుంటా పని జాలిపడి నిన్ను కూటురికన్నా ఎక్కువగా చూస్తూ వుంటే. నువ్వు నలుగురిలోనూ మా పరువు కదిగేస్తున్నావు కదుటే,..." అన్నది బుగ్గన వేలు వేసుకుని అత్తగారు.

"క్షయో....క్షయో... క్షయో అని ఎన్నాళ్ళు నా పనుకుపోనుక్కుటారే? ఇది రెండేళ్ళనుంచీ పాడే పాడే కదటే.. నా కంచం పడగ అంటిరి! గిన్నెపెడం అంటిరి! మొగుడి దగ్గరకు పోకూడదంటిరి! ఇక ఇరుగు పొరుగుల్తో మాట్లాడనైనా మాట్లాడకూడదా?" అన్నది కోడలు కీచుగా. అత్తగారిని అలా దూరిపోతే అడుగుతూ వుంటే, ఆ అమ్మాయి పాపాసాపికి నాకే ఆశ్చర్యం వేసింది మాకు పక్కభాగంలో ఒక మాష్టరుగారు వున్నారు. వారు ఏల్లాజల్లాతో నవో ఈ పోట్లాట వింటానికి బయటికి వచ్చారు అతే, వారికీ పోట్లాటలు అలవాటేగావును— అంత ఆశ్చర్యంగా లేవు వారి ముఖాలు.

"బతే, ఇరుగు పొరుగుల్తో మా మీద నానా మాటాలూ, వున్నవీలేనివీ కల్పించి చెబుతావటే? ఇదేమిటే ఇరుగుపొరుగుల్తో మాట్లాడడం?" అంటూ చరచరా మా ఆవిడ దిగ్గిరకు వచ్చి "ఏమండీ, మీతో ఏం చెబుతున్నదో చెప్పండి...దీన్నోరుపడి" అన్నది అత్తగారు

నా భార్య కొంచెం ఇరుకునపడ్డది. ఒక్క క్షణం నీళ్ళు నమిలినా చప్పున తెముల్చుకుని "పోనీయండి ఎందుకు వచ్చిన గోం.... అరుచుకుంటే నలుగురూ వింటారు". అని ఎటూ మొగ్గకుండా తప్పుకున్నది మా ఆవిడ తెలివిగా తప్పుకున్నందుకు సంతోషపడానుకానీ, ఆ అమ్మాయి ఇలా ఇరుగు పొరుగు వాళ్ళతో సంసారపు గుట్లను చెప్పుకుంటా మరి నాలుగు చీవాట్లు పెట్టిస్తే బాగుండు కదా అనిపించింది. ఇంతలోనే అత్తగారు నా భార్యకు అభిముఖంగా తిరిగి "దాస్తా వెందుకమ్మాయీ, చెప్పు ఏం చెప్పిందో?....ఇంట్లో అన్నం పెట్టరని చెప్పిందా లేదా? గుడ్డ ఇవ్వరనీ చెప్పిందా లేదా? మొగుడిదగ్గరకు పోనీయమనీ, చెంబూ తప్పాలా ముట్టుకోనీయమనీ చెప్పిందా లేదా?" అని గద్దించి అడిగింది.

మా ఆవిడ ఎటు మాట్లాడటానికీ తోచక బేలముఖంపేసి నిలబడ్డది. అదే సమయాన కోడలు చిరతవులిలా చివాలని లేచి అత్తగారి దగ్గరకు వచ్చి "ఏం? చెబుతాను! ఇంకా చెబుతాను!! మీరు పెట్టే కష్టాలన్నీ పడడంగా లేంది. వాటిని ఇతర్లకు చెప్పుకోనైనా కూడదా? అయినా నే నేమీ అబద్ధం చెప్పలేదే? గుడ్డలు ఇస్తున్నారూ? ఇదిగో ఈ జజ్జు అయిన చీర ఇచ్చి రెండేళ్ళయింది—ఎండకూ వానకూ అన్నింటికీ ఇదే....రోజూ ఒక్క పూటేగా అన్నం పెడుతున్నారు— నేతి ముఖం చూసి ఎన్నాళ్ళయింది? ఎద్దుల్లాగా మీరైతే తింటారేం నాకెందుకు పెట్టరు? అదేమంటే క్షధ అంటారు. ఏమా ఇద్దరు కూటుకున్నారు... వాళ్ళగతి ఏమిటో ఆలోచించు" అని క్షణం ఆగి శోరున ఏడుస్తూ "ఇక నా బ్రతు కింతే. ఏ-నయ్యో గొయ్యో చూసుకుంటేనే గాని ఈ బాధలు తప్పవు" అని శోకాలు తీయసాగింది విషయం నేను తరిచే స్థితిని దాటింది అందువల్ల మా ఆవిడను లోపలికి లాగి తలుపు వేశాను.

"ఏమిటే వెధవగోల? ఎందుకు విన్నావు నేను చెప్పలా వినవద్దనీ?" అన్నాను కోపంగా.

"మీ రనేది బాగుంది. ఎవరైనా కష్టనుష్టాలు చెప్పుకోవడానికి వస్తే వినకుండా బయటికి నెట్టమంటారా?" అన్నది మా ఆవిడ.

"ఏం కష్టనుష్టాలు....ఆ అమ్మాయి చూడు అత్తగారన్నట్లూనమైనా లేకుండా ఎలామాట్లాడుతున్నదో, పరేగానీ, అతను కనుపించాడేం?" అన్నాను.

మా ఆవిడ చిన్నగా నవ్వింది.

"ఎక్కడ పెళ్ళాన్ని ముట్టుకుంటాడోనని మేనమామగా రింటికి పంపించారు" అన్నది

"నిజం?"

"చెప్పింది"

"అవునులే, మరి అతను కురవా డాయె ఏ మాత్రం పొరపాటు జరిగినా నెత్తిరివస్తుంది కదా!" అన్నాను చిరునవ్వుతో.

"ఆ వస్తుంది!" అన్నది మూతివిరుస్తూ.

• • •

వేసవి శలవల్లో ఆలశ్యంగా నిద్రలేవడం అలవాటైంది. రోజూ చల్లటి ఉదయపు వాయువులు స్పర్శిస్తూవుంటే, లే యెందలో లేవలేక ఇద్దరకంగా కిళ్ళు నలుపుకుంటో నిద్రలేచే వాడిని ఆ రోజున మాత్రం సూర్యోదయం పూర్తిగా జరక్కముందే బావి చప్టాలమీద జరిగే గోలకు అగస్మాత్తుగా మెళకువ వచ్చింది.

కిళ్ల తెరచేవరికి మా ఆవిడ చాలా ఆదుర్దాగా, "లెండి, లెండి కొంపు ముంచేసింది!" అన్నది.

"ఏమైంది?" అన్నాను కిళ్ళు నలుపుకుంటూ ఆర్థంకాక,

"ఏమైందేమిటి? ఆ అమ్మాయి అఘాయిత్యం చేసింది బావిలో దూకి ప్రాణాలు తీసుకుంది!" అన్నది.

"ఆ" అంటూ ఒక్క పూవున ఎగిరి మంచంమీదనుంచీ క్రిందికు దూకి, తూర్పు వాకిట్లోకి పోయి చూశాను. నిజమే బావిలో దూకి చచ్చింది! గచ్చుపళ్ళంమీద ఎడుకో పెట్టారు ఒక్కొక్కరు జనం పోగవుతున్నారు ఆ దే జజ్జు యిన రెండేళ్ళనాటి చీరె పమిట నడుంచుట్టూ బిగించుకు మరీ దూకింది అప్పుడే పుదయిస్తున్న సూర్యుడి లేకిరణాలు ముఖంమీద పడుతున్నై. ఆసలే అందవిహీనంగా వుండే ఆమె ముఖం, ఇప్పుడు బావిజాన్యత తోడవడంతో మరీ వికృతం అయింది. ఆమెవంక చూడలేక ముఖం తప్పేసుకున్నాను.

నాకు పక్కనే మా ఆవిడ నిలుచుని వున్నది ఆమె ముఖంలో తగనిజాలి ద్యోతకం అవుతున్నది. ఎవరైనా పలకరిస్తే చాలు వల్లపోయడానికి సిద్ధంగావుంది. నాకు ఖులాతం ఆ అమ్మాయిమీద జాలి కలగలేదు సరికదా, ఇంత దారుణమైన కృత్యం చేసినందుకు మెగటూ, అసహ్యం కలిగాయి.

"ఛీ ఛీ.. ఏమి బతుకే? అయినా మరీ అంత అఘాయిత్యం ఎవికిరాదు. చచ్చి ఎవరికి నాదిద్దామనీ?" అన్నాను

మా ఆవిడ కళ్ళనీళ్ళు తుడిచుకుంటూ, "మీకు అర్థంకాదు బ్రతుకు దావుంటే హీనం అయినివ్వరు. దావే నయం అనిపిస్తుంది! కాకపోయినా, ఛీ...ఛీ...ఆడబాసి చచ్చిన పైకి వెళ్ళి చూశాను. ఎండ బాగా బ్రతుకూ ఒక బ్రతుకే!" అని పక్కకు ఒదిగి నేనా కిటికీ వేపు చూస్తూ దాన ఏడుపు ఎక్కువ అయ్యేటట్టుగా వుంది.

"పదో ..పాపం, బ్రతుకు తెల్లారుతుంది!" అన్నాను లాలనగా మా ఆవిడను ఓదార్చడానికి.

"బ్రతుకు తెల్లారుతోందీ. ఏమిటి, ఈ దుర్మార్గులు బలవంతానా తెల్లారుస్తారు!"

పులిక్కిపడి వెనక్కి తిరిగి చూశాను నా వెనకగా ఎక్కడ భాగంలో వుంటున్న మాస్టర్‌గారు నిలబడివున్నారు ఆయన ముఖ ముంతా ఎర్రపడి కందిగడ్డలా అయింది కళ్ళు నిప్పు మాత్రం తక్కువ!

"ఏమన్నారూ?" అన్నాను అర్థంకాక.

"ఈ దుర్మార్గులు, ఈ దౌర్జన్యులు ఆ అమ్మాయిని బొట్టన పెట్టుకున్నారు" అని గట్టిగా నిట్టూర్చి బావోద్రేకంలో ఏమిటో చెప్పుకు పోతున్నాడు

ఎదురుగావున్న బావి చప్టాం దగ్గిర అంతకంతకూ జనం ఎక్కువవుతూ వున్నారు వస్తూన్న జనాన్ని చూసినకొద్దీ అత్తగారికీ మామగారికీ హడలు హెచ్చవుతూ వుంది రకరకాలుగా శోకాలుతీస్తూ, కోడలి గుణగణాన్ని వర్ణిస్తూ అవిడ దుర్మరణానికి అనంతంగా సానుభూతిని చూపిస్తున్నారు.

"అయ్యో కోడలా! నీకు ఎలాంటి చావు సంభవించిందే! నిన్నా ముదరష్టపురోగాన్నించి కాపాడుకుందామని ఎన్ని మందులు పోశాను? ఆ రోగంతో ఎంత యాష్టపడ్డావో తల్లీ! చివరకు ఇలా తరించలేక బావి పాలయ్యావు!! నిన్ను ఎన్నడైనా కోడల్లా చూచుకున్నానుచే కూతుర్లా చూచుకున్నానుగానీ!" అని రాగాలు తీయసాగింది. అత్త. శంకరంగారు దానికి వంత పలకసాగారు

పక్క భాగంలో వుండే వంతులుగారు పైకోకాళ్ళు ఏమాత్రమూ వివిపించుకోకుండా చెప్పుకు పోతున్నారు "ఆ అమ్మాయి మొదటిసారి ఈ ఇంట్లో కాలు పెట్టిన ఆ వుదయం నాకు బాగా జ్ఞాపకం. శరీరం సల్లగా వుండేది. కన్ను మెల్లగానే వుండేది. ఐతే ఏంఆమెలో వుండే సరికొత్తదనం.... ....

ఆ మూపుల్లో వుండే సౌకర్యకాం. ఓ.. హో! ఏ మాటల్తో చెప్పను! అప్పు డిలా వుండేదా? ఎక్కడ చూసినా పూర్ణమైన రక్తంతో, సరికొత్త అందంతో తొణి కిసలాడేది.

"ఈ అమ్మాయి అన్నలూ, అంద్రీ పెండ్లీలో అల్లుడికి పెండిచెంబూ వట్టుబట్టలూ పెట్టి రెండు వందలు రొఖం ఇస్తానని వాగ్దానం చేశారు. కానీ దరిద్రం వల్ల దాన్ని నెరవేర్చుకోలేక పోయారు. ఆకని ఈ అత్త మామల కడుపులో వుండి దాన్ని తీర్చుకోవడానికి మొదటి సంవత్సరంలోనే చక్కని అవకాశం దొరికింది ఆదే సంవత్సరం. ఈ అబ్బాయికి క్షయరోగం వచ్చింది "

"ఎవరికీ ఈ అమ్మాయి భర్తకా?"

"అవును"

"మరి ఇప్పుడు కొత్తగా వస్తుందంటారేం?"

"అందంతా వేషం.... చాలా రోజుల వరకూ రోగాన్ని దాచారు. చివరకు డాక్టర్లు లాభంలేదనే [illegible] వచ్చారట. అప్పుడు గొల్లమన్నారు తల్లిదండ్రి. ఇక ఆ పిల్లవాడి దగ్గరకు పోపడమే మానుకున్నారు. ఈ అమ్మాయిని బలవంతాన అతని గదిలోకి తోసేవారు దాకిరీ చేయించేవారు తమకొడుకు చచ్చిపోయి ఈ పిల్ల బ్రతకడం వాళ్ళ సహించలేదు అందువల్లే ఇలా చేయసాగారు ఐతే, ఈ అమ్మాయి విద్రాహారాలు మాని భర్తకు దాకిరీ చేసింది. ఆ దాకిరీవిచూసి ఇరుగు పొరుగుకూడా ముక్కు మీద వేలువేసుకున్నారు. పాపం! ఆలాంటామెకు ఇవ్వాళ ఈగతి పట్టింది "

"ఈమె చేసిన సేవా త్యాగం మూలంగానే అతను బయటపడ్డాడు. నిరంతరం ఆరునెల్లు రోగికి సేవచేయడంవల్ల, సమయానికి తిండీ నిద్రా లేకపోవడంవల్లా భర్తకు కొంచెం రులాసా చిక్కగానే ఈమె అడ్డం పడ్డది. అది క్షయకాదు. ఒకరకం అయిన బదిలిక అనవచ్చు కానీ, ఈ అత్త మామా ఆ అవకాశాన్ని చక్కగా వినియోగించుకున్నారు. వెంటనే ఆ అమ్మాయి కంచం గ్లాసూ వేరు చేశారు. కొడుక్కు ఎన్నోరోజులు చెవున ఇల్లు కట్టుకుని దానికి క్షయంవుందనీ, అదే తనకు ముట్టించిందనీ నూరిపోశారు. పాపం, చెప్పగా చెప్పగా అతను నిజమని నమ్మాడు. ఆ క్షణాన్నించే ఈమెకు కష్టాలు ప్రారంభం అయినయ్యి" మాష్టరుగారు చెబుతున్నవాడల్లా రవీమని అపి పుత్తరీయంతో కిళ్ళు తుడుచుకోసాగాడు బాగా పొద్దెక్కింది. చూడటానికి వచ్చేజనం దొడ్డిపైపు మెల్లాలో నిండిపోయారు. రకరకాలైన కేకలూ గోలలూ వినిపిస్తున్నై.

"ఏలే, ఈ అమ్మాయికి అసలు క్షయే లేదంటారు?" అన్నాను.

"క్షయా లేదు. పాడూ లేదు! అంతా పీళ్ల కల్పన. ఈ కల్పనతో ఆ అమ్మాయిని అన్నానికీ, గుడ్డకూ దూరంచేశారు. మానవుడు సహజంగా కోరే సానుభూతితో నిండిన వాక్కుకు ఆ అమ్మాయి ఆలమటించింది.... ఎండల్లోనూ, వానల్లోనూ- సర్వకాలాల్లో ఈ స్తంభాన్నానుకు కూర్చునేది. ఇంట్లోకి పోయే అర్హతను నశింపజేశారు. ఈ బాధల్ని చూడలేక అన్నా, తండ్రీ వచ్చి పుటింటికి రమ్మని బ్రతిమలాడేవారు కానీ, ఆ అమ్మాయి భర్తను వదలిపోయేది కాదు. మరీ అన్న గోలచేస్తే వెళ్ళి రెండు రోజులు వుండి వచ్చేది మొన్ననే వచ్చింది. వచ్చిన రోజు నే వీ శైవ్య రూ లేకుండా చూసి మొగుడితో మాట్లాడానికి ప్రయత్నం చేసింది. అప్పటినించీ ప్రారంభం అయింది ఈసారి కొట్లాట!"

"ఆతన్ని వెంటనే మేనమామ ఇంటికి నెట్టారు ఇన్ని విషాలూ, అవమానాలూ అనుభవించాక, ఆ అమ్మాయి అత్తమామల్ని ఎదిరించడం నేర్చుకున్నదంటే, నిజంగా అభినందించాలని నా వుద్దేశ్యం! అసలు మొదట్లోనే ఎదిరించడానికి సిద్ధంగా వుండాలి "

"నిన్న మధ్యాహ్నం మీ యింట్లో ఏమో చెప్పిందనే వంకమీద అన్నం పెట్టలేదు రాత్రి ఆ అబ్బాయి గొడ్డులాగా మూలుగుతూనే వుంది. మరి మూడు గంటలా [illegible] ఎప్పుడు బావిలో ఎదిరిచో ..." అని ఆపేశారు.

నా కళ్ళు చెమ్మగిల్లాయి. నిమిలితంగా ఆ పిల్ల వైపుకు చూశాను. ఎండ బాగా తగులుతూ వుంటే, ఆ పిల్ల ఎడమ చేతిని అడ్డంపెట్టి కళ్ళు మూసుకుని పడుకుని వుంది. ఆ పిల్ల ఎడమ చేతి వ్రేళ్ళ మధ్య ఒక్కటి తప్పకుండా